నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
శనివారం 06, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



# మెప్మా సంఘాలకు బ్యాంకర్లు కొత్త మెలిక

## ఉద్యమ్ ఆధార్ ఉంటేనే రుణాలకు అవకాశం



నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు లింకేజీ విషయంలో బ్యాంకర్లు కొత్త మెలిక పెట్టాయి. రుణం తీసుకునే ప్రతి మహిళ 'ఉద్యమ్ ఆధార్' తప్పనిసరిగా కలిగా ఉండాలని చెప్పడంతో వారంతా అయోమయానికి గురవుతున్నారు. ఇప్పటికిప్పుడు ఈ ప్రక్రియ అందరితో పూర్తి చేయాలంటే సాధ్యమేనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాధారణంగా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించేవారు తమ వ్యాపార కార్యకలాపాలు ప్రారంభించేందుకు 'ఉద్యమ్ ఆధార్'ను తప్పనిసరిగా తీసుకోవాలని బ్యాంకర్లు చెబుతుంటారు.దీన్ని ప్రభుత్వ రుణంతో స్వయం ఉపాధి పొందే సంఘాలకూ వర్తింపజేస్తున్నారు. సంఘం తరపున కనిష్ఠంగా రూ.లక్ష నుంచి అత్యధికంగా రూ.20లక్షల వరకు రుణాలు తీసుకునే వారందరూ ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకోవాలని చెప్పడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

***ఇబ్బందేంటి ?***

ఉద్యమ్ ఆధార్ తీసుకోవాలంటే పాన్ కార్డు, ఆధార్ కార్డు రెండూ ఉండాలి. పాన్, ఆధార్‌తో కచ్చితంగా అనుసంధానమై ఉండాలి. రుణం తీసుకునేవారు ఏదో ఒక వ్యాపారం నడుపుతున్నట్టుగా ట్రేడ్ లైసెన్స్ లాంటి పత్రాలను తీసుకోవాలి. ఇవన్నీ ఉంటేనే ఉద్యమ్ ఆధార్ పత్రాన్ని తీసుకోవచ్చు. ఉభయ జిల్లాల్లో చాలామందికి పాన్ ఉన్నా ఆధార్‌తో అనుసంధానం కాలేదు. ఇప్పటికిప్పుడు చేయించుకోవాలన్నా కనిష్ఠంగా 15 రోజులు పడుతుంది. రూ.1100 ఖర్చు అవుతుంది. రెండు కార్డుల్లో పేర్లలో చిన్న లోపాలున్నా మరిన్ని ఇబ్బందులు తప్పవు. ఇదంతా మెప్మా సభ్యులకు భారంగా మారుతుంది. దీంతో రుణాలపై ఆసక్తి చూపేందుకు అవకాశం లేకుండా పోతుందన్న ఆవేదన వారిలో వ్యక్తమవుతోంది.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డైరీ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

***నల్గొండ జిల్లా బ్యూరో***

తెలంగాణ డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన డైరీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి నేటికి సరిగ్గా ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి, శాలువతో సత్కరించి, ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతీ నెలా రూ 10.00 కోట్ల నష్టాలలో ఉన్న విజయ డైరీని సంవత్సర కాలంలోనే నిర్వహణా లాభాల్లోకి తీసుకొని వచ్చిన ఆ సంస్థ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డిని ముఖ్యమంత్రి అభినందించారు. మరింత పట్టుదలతో పని చేసి, లాభాలను సంస్థ ద్వారా పాడి రైతుల సంక్షేమానికి ఖర్చు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి గుత్తా అమిత్ రెడ్డికి సూచించారు. మరో సంవత్సరం కాలంలో విజయ తెలంగాణ డైరీ అమ్మకాలను పెంచి, సమాఖ్యను పూర్తి లాభల్లోకి తీసుకుని వస్తానని, అందుకు పక్క ప్రణాళికతో పని చేస్తున్నామని గుత్తా అమిత్ రెడ్డి ముఖ్యమంత్రికి హామీనిచ్చారు.

# చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు : ఎస్.ఐ సురేష్

నిడమనూరు, మేజర్‌న్యూస్ : చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై ఉప్పు సురేష్ అన్నారు. అనుమతులు లేకుండా గురువారం బంకాపురంలో డిజె సౌండ్ లతో ప్రజలను ఇబ్బందులకు గురిచేసిన డీజే ఆపరేటర్లు సతీష్,రవి కుమార్, అఖిల్ రెడ్డి లపై కేసు నమోదు చేసి డీజే వాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వులను పాటించకుండా పోలీస్ సూచనలను ధిక్కరించి చట్టాన్ని అతిక్రమిస్తే శిక్షార్హులు అవుతారని హెచ్చరించారు. నిషేధం లో ఉన్న పనులను ప్రజలు గుర్తించాలని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు, ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలన్నారు.




# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను మర్యాద పూర్వకంగా కలిసిన దండు యాదయ్య

మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యదర్శి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంని శుక్రవారం తెలంగాణ దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు యాదయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గత 25 సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీలో ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.గతంలో పనిచేసిన రోజులను గుర్తు చేసుకున్నారు. ఇద్దరూ పరస్పర విషయాలు చర్చించుకుంటూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. వెనుకబడిన మునుగోడు నియోజకవర్గ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. మునుగోడు మండల సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు మునుగోటి దయాకర్, గ్రామ కమిటీ సభ్యుడు కురుపాటి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# నూతన భవనంలోకి నవ్య హాస్పిటల్

## ప్రారంభించిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,

## మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి, డాక్టర్ చెరుకు సుధాకర్‌లు

నలగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : గత పది సంవత్సరాలుగా నల్లగొండ పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు డా.సుహాస్ సేవలందిస్తున్నారు. శుక్రవారం నవ్య మల్టీ స్పెషాలిటీ హాస్పటల్‌ను నూతన భవనంలోకి మార్చారు. ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, డా.చెరుకు సుధాకర్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లప్పుడూ అందరికీ అందుబాటులో ఉండి, నాణ్యమైన వైద్యం సేవలు అందించాలని ఈ సందర్భంగా వారు కోరారు. పట్టణంలోని డిఈవో ఆఫీస్ సమీపంలో నూతనంగా నిర్మించిన నవ్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతి ఒక్కరికి ఆరోగ్య సేవలు అందించాలని కోరారు. సామాన్యులకు సైతం అందుబాటులో కార్పొరేట్ వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందిస్తున్న నవ్య మల్టీ యజమాన్యాన్ని వారు అభినందించారు. నవ్య ఆసుపత్రిలో గత పది సంవత్సరాలుగా ఎంతోమంది రోగులకు సేవలు అందిస్తున్నారని అన్నారు. ఈ హాస్పిటల్‌లో అన్ని రకాల వ్యాధులకు చికిత్సను అందిస్తున్నారని, నవ్య ఆసుపత్రి జిల్లాలో మంచి పేరు, ప్రఖ్యాతలు తెచ్చుకుందని కొనియాడారు. ప్రముఖ వైద్యుల పర్యవేక్షణలో నాణ్యమైన వైద్యాన్ని రోగులకు అందిస్తూ అందరిసహకారంతో పేదవారికి వైద్యం అందించడంలో ఎంతో ఆనందం ఉందని డా.సుహాస్ చెప్పారు. అదేవిధంగా నల్గొండ జిల్లా ప్రజలు నవ్య ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



నాణ్యమైన వైద్యం సేవలు అందిస్తాం. ఆదరించాలని ఆయన కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు బసిరుద్దీన్, డాక్టర్లు పివిఎన్ మూర్తి, ప్రభాకర్ గౌడ్, ముధ బీర్, ప్రవీణ్ కుమార్, న్యాయవాదులు కిషోర్, సైదులు ప్రజా సంఘాల నాయకులు కే.పర్వతాలు, చెరుకు లక్ష్మి, పాలడుగు నాగార్జున, బగరం శ్రీనివాస్, పందుల సైదులు, బోనగిరి దేవేందర్, మాజీ కౌన్సిలర్ సలీం, గాద శివ, రమేష్, కొండేటి మురళి, సైదులు, వెంకటేష్ జయ చందన్, శ్రీనివాస్, కళ్యాణ్ హాస్పిటల్ యజమాన్యం పాల్గొన్నారు.

# అన్న ప్రసాద వితరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి దర్మోజిగూడెం గ్రామం శ్రీహనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోడ్రాయి దగ్గర నేలకోల్పిన గణనాథుని నవరాత్రి ఉత్సవాలల్లో భాగంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చౌటుప్పల్ సర్కిల్ ఇన్స్పె కృష్ణ మాల్ సుర పాల్గోని అన్న ప్రసాద వితరణ ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం హనుమాత్ యూత్ సభ్యులు కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో హనుమాన్ యూత్ సభ్యులు పక్కిరు శ్రీనువాసు రెడ్డి, చిన్నం శ్రావణ్ కుమార్, జాల మల్లేష్ యాదవ్, పిసాటి శశిందర్ రెడ్డి , పిసాటి హనోహర్ రెడ్డి, కొంతం ప్రమోద్ రెడ్డి, ముటుకులోజు సాయి కుమార్, పగిల్ల లింగారెడ్డి, పిసాటి నరెంద రెడ్డి, దిలీప్ రెడ్డి, పిసాటి వినయ్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# యువత స్వయం శక్తితో ఎదగాలి

## – వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఐతరాజు శివ నూతనంగా ఏర్పాటు చేసిన మద్రాస్ తాటి బెల్లం టి షాపు ప్రారంభ కార్యక్రమంలో శుక్రవారం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య పాల్గోన్నారు. ఈ సందర్భంగా ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. యువత స్వయం శక్తితో ఎదగాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, ధర్మోజిగూడెం గ్రామ స్థానిక సంస్థల ఎన్నికల ఇన్చార్జ్ కోయ్యడ సైదులు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్, గ్రామశాఖ అధ్యక్షులు వల్లబోతు నారయణ, మాజీ ఎంపిటిసి కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కోంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్‌ని కలిసిన మండల యాదవ సంఘం నాయకులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం యాదవ్ ని నల్లగోండ వారి నివాసంలో శుక్రవారం చౌటుప్పల్ మండల యాదవ్ సంఘం నాయకులు మార్యదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహసభ మండల కమిటీ అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, యాదవ హక్కుల పోరాట సమితి జాతీచ ఉపాద్యాక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్, నల్ల పర్వతాలు యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గంగనబోయిన వెంకటేష్ యాదవ్, నల్ల బాలరాజు యాదవ్ పాల్గోన్నారు.



# ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతి పురస్కరించుకోని రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ ఎర్ర హరికృష్ణ, రిటైర్డ్ ఉద్యోగులు కేతిరెడ్డి రవిందర్‌రెడ్డి, కాస మల్లయ్య, తాళ్లపల్లి యాదగిరి, గుజ్జ రామచంద్రయ్య, బండారు రామచంద్రయ్య, అబ్బయ్య, మిట్టగ డుపుల పురుషోత్తం, మహిళా ఉపాధ్యాయురాలు ఎల్లబోయిన కృష్ణవేణి, తాళ్లపెల్లి విజయలక్ష్మిలను లైన్స్ క్లబ్ తుంగతుర్తి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పెన్షనర్స్ భవనంలో శుక్రవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సభాధ్యక్షులు లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల సేవలు వెలకట్టలేనివని వర్ణించారు. విద్యార్థులు విద్యలో రాణించాలన్న ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలన్న సత్మార్గంలో పయనించాలన్న ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వారికి సన్మానం చేసుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి లైన్స్ క్లబ్ కోశాధికారి గుండగాని రాము, లైన్స్ క్లబ్ సభ్యులు ఓరుగంటి సుభాష్, పులుసు వెంకటనారాయణ, గిరి టైలర్స్, వీరబోయిన రాములు యాదవ్, ఎనగందుల శ్రీను, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఈగ నాగన్న, జిల్లా ఉపాధ్యక్షులు బండారు దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** సెప్టెంబర్ 5 సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా



కేంద్రంలో చింతపల్లి మండలానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయులకు రాష్ట్ర మంత్రి వర్యులు కోమటిరెడ్డి. వెంకట్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీరారెడ్డి, ఎమ్మెల్సీలు సత్యం, శంకర్ నాయక్, కలెక్టర్ ఇలా త్రిపాఠి, తదితరులు ఉన్నారు. అదేవిధంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జడ్.పి.హెచ్.ఎస్ విటి నగర్. ఎండి.అన్వర్, ఎన్. నరసింహ, జెడ్పిహెచ్ఎస్ కురుమేడు ఫర్జానా, జడ్.పి.హెచ్.ఎస్ గడియ గడియారం వెంకటేశం, తిదేడు జడ్.పి.హెచ్.ఎస్.పద్మ, ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ. నిరుడు .అంజయ్య, వి.టి. నగర్ కాంప్లెక్స్ ఉపాధ్యాయురాలు హెచ్ఎం.ఎం. కృష్ణమ్మ,వోలి. సుధీర్ కుమార్, పిడీలు చంద్రయ్య, తస్లీమ్ తదిత

**మిర్యాలగూడ టౌన్ :** మిర్యాలగూడలోని అన్ని లయన్స్ క్లబ్ లు సౌజన్యంతో





ఏ రి య ా హాస్పటల్ కు వచ్చు రోగుల సహాయకులకు శుక్రవారం 42వ రోజున అల్పాహార వితరణ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ. తరుణ క్లబ్బు వారిచే లయన్ కె.రమాదేవి భర్త వెంకటేశం పుట్టినరోజు సందర్భంగా ఉచిత అల్పాహార వితరణ పండ్లను అందించడం జరిగింది. అలాగే డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని లయ న్స్ క్లబ్ తరఫున ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బి.ఎం. నాయుడు, తరుణ ప్రెసిడెంట్ కె.వెంకటేశం, దివ్యంగా ప్రెసిడెంట్ డి.శంకర్ రెడ్డి, డైమండ్ క్లబ్ ప్రెసిడెంట్ శ్రీమతి పి.స్వప్న, భాస్కర క్లబ్ భాగ్యలక్ష్మి మురహరి దంపతులు, జెడ్ సి లు వై. లింగయ్య, సైదులు, డాక్టర్ జె.డి. రాజు, డైమండ్ శ్రీనివాస్, లయన్ కిరణ్ కుమార్, సైదిరెడ్డి, సింగు రాంబాబు, లక్ష్మీనారాయణ తదితర లయన్స్ మిత్రులు పాల్గొన్నారు.రులు పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించారు.

**చౌటుప్పల్ ః** ఒక దేశం అభివృద్ధి చెందాలంటే గురువుల పాత్ర కీలకం అని మాజీ



పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. పట్టణ పరిధి త్రినిటి పాఠశాల ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ కార్యక్రమం సరళ మైసమ్మ దేవాలయ ఆవరణంలో వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గోని డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ.. లాయర్లను అధికారులను అందరిని తయారు చేసేది గురువులే అని కొనియాడారు. అనంతరం గురువులను సన్మానం చేశారు. కార్యక్రమంలో త్రినిటి పాఠశాల డైరక్టర్,చైర్మన్ డాక్టర్ ఉజ్జిని మంజుల, కేవిమి కృష్ణరావు మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం అధ్యాపక బృందం పాల్గోన్నారు.

# ఘనంగా బీమా ముగింపు వారోత్సవాలు

## ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోండి ధీమాగా ఉండండి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ జీవిత బీమా (ఎల్ఐసి) చేయించుకోవాలని మాల్ సాటిలైట్ ఆఫీస్ మేనేజర్ రామావత్ శివకృష్ణ రాథోడ్ అన్నారు. బీమా ముగింపు వారోత్సవాల సందర్భంగా డెవలప్మెంట్ ఆఫీసర్లను, ఏజంట్లను సన్మానించారు. ఏ.ఓ.చందర్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, ఏజెంట్లు, ఎల్ఐసి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# రూ.20,116కు లడ్డు ప్రసాదం దక్కించుకున్న అంకం శ్రీనివాస్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల గ్రామంలోని భక్త మార్కండేయ స్వామి దేవస్థానంలో గణేశుని మహా లడ్డు ప్రసాదం 20,116కు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, అంకం శ్రీనివాస్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా భక్త మార్కండేయ స్వామి దేవస్థానం కమిటీ మరియు పద్మశాలి సంఘం నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి గుడి చైర్మన్ రావిరాల, శీనయ్య, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కర్నాటి. గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణనాథుని నిమజ్జనం



భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : వినాయక నిమజ్జనాలు సజావుగా జరిగేటట్లు చూడాలని రెవెన్యూ, మున్సిపల్, పోలీస్, సంబందిత అధికారులకు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు. శుక్రవారం భువనగిరి లోని పెద్ద చెరువు వద్ద జరుగుతున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను కుంభం పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ గత అగస్ట్ 28న అధికారులతో సందర్శించడం జరిగిందని వారం రోజుల్లోనే ఒక ఘాట్ తయారు చేశారని తెలిపారు. గతంలో ఒక గుంత తీసి దాంట్లో నిమరజ్జనాలు చెసే వారని చెప్పారు. గణేష్ నిమజ్జనాలు సజావుగా జరిగే విదంగా రెండు భారి క్రేన్లు ఏర్పాటు చేశారని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# గంగమ్మ ఒడికి గణనాథుడు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధి ధర్మోజిగూడెం గ్రామ శ్రీ కృష్ణ గోల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన మట్టి గణపయ్య నవరాత్రులు పూజలు అందుకొని శుక్రవారం గంగ మ్మ ఒడికి బయలుదేరారు. కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జన శోభాయాత్ర శోభాయమనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సంఘ నాయకులు యముడాల శంకర్ యాదవ్, జాల మల్లేష్ యాదవ్, యముడాల సాయికృష్ణ యాదవ్, గుడ్డెటి శ్రీకాంత్ యాదవ్, కన్నమోని శ్రీనివాస్ యాదవ్, చిన్నం శ్రవణ్ కుమార్, జాల మల్లికార్జున్, ఆకుల నర్సింహ, యముడాల నితీష్ యాదవ్ తదితరులు పాల్గోన్నారు.

# వినాయక నిమజ్జనంలో అపశృతి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : వేములపల్లి మండలం సాగర్ ఎడమ కాలువలో శుక్రవారం రాత్రి సుమారు2.45 నిమిషాలకు ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ఆగమొత్కూర్‌కు చెందిన పున్నా సాంబయ్య, శివమణి తండ్రి కొడుకులు ఇద్దరు వినాయకుడి ఊరేగింపు అనంతరం వినాయకుడు నిమజ్జనం కొరకు వేములపల్లి లోని సాగర్ ఎడమ కాలువకు వచ్చినారు. నిమజ్జనం అనంతరం స్నానం చేయడానికి సాగర్ ఎడమ కాలువలో దిగగా నీటిలో గల్లంతయ్యారు విషయం తెలుసుకున్న పోలీసులు సాగర్ ఎడమ కాలువలో గాలింపు చర్యలు చేపట్టినారు.

# శ్రీ లంబోదర యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని శ్రీ లంబోదర యూత్ ఆధ్వర్యంలో ఎస్బిఐ సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ వెంకటేశ్వర్లు విచ్చేసి వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాతలు తీపిరిశెట్టి రాజవీరయ్య, గౌరు శ్రీనివాస్, పల్లెర్ల వెంకన్న, దామెర వాసు, దామెర సోమయ్య, దామెర సురేష్, మెట్టు రామచంద్రయ్య దంపతుల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లంబోదర యూత్ కమిటీ సభ్యులు తిపిరిశెట్టి శ్రీను, మెట్టు గణేష్, మురారి శెట్టి అనిల్, గౌరు అరుణ్ కుమార్, అవిశెట్టి రాజాలు, మందడి కృష్ణారెడ్డి, కౌశిక్, రాజేష్, రమేష్, సాగర్ నేత, అఖిల్, నీరజ్, బంటి, అనంతుల మని, సన్నీ, అమిత్, సత్యనారాయణ చారి, రవిచారి, బుషిగంపల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సరిపోయేంత యూరియా ఇచ్చి పంటను కాపాడాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు వీరబోయిన రవి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని, కేంద్ర ప్రభుత్వం విడుదల చేయడం రైతులను సమాధి చేయడంలో భాగమేనని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి అన్నారు. శుక్రవారం మండల పరిధిలో అనాజిపురం గ్రామంలో జరిగిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి కంటే ముందే గ్రామాలలో రైతులు సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం పై అంచనా వేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,ఎమ్మెల్యేలు రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బిజెపి అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని కోరారు. మండల అధికార యంత్రాంగం సైతం రైతులకు సరిపడా యూరియా నిల్వల పై ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యను పరిష్కరించడంలో విఫలమయ్యారని విమర్శించారు.సాగుకు సరిపడా యూరియాను రైతులకు అందిస్తే రోడ్ల పైకి ఎందుకు వస్తారని ప్రశ్నించారు. వర్షాకాల ప్రారంభంలోనే వ్యవసాయ శాఖ అధికారులు విస్తీర్ణంపై అంచనా వేసి ప్రభుత్వానికి పంపారా ?పంపిన ప్రతిపాదన యూరియాను మండలానికి సరిపడినంత పంపించినా జిల్లా అధికార యంత్రాంగం రైతులకు పంపిణీ చేయడంలో విఫలమయిందా? అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. యూరియాను వారం రోజుల్లో రాష్ట్రానికి పంపిస్తామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నట్టుగా రాష్ట్రమంత్రులు చెబుతున్నారని, పంటకు అనువైన సమయంలో మందులు వేయకుండా సమయం దాటాక యూరియా వస్తే రైతులకు ఏమి ఉపయోగం ఉంటుందని అన్నారు. గ్రామాలలో నాణ్యతవైన సిసి రోడ్లు లేకపోవడం వల్ల పరిస్థితి వర్షం వస్తే చెరువులను తలపించే విధంగా ఉన్నాయి. ఎస్సీ కాలనీలో మురికి కాలువలు ఉన్న డ్రైనేజీ సిసి రోడ్లు పలగడంతో రాకపోకలు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నారు ఆ కాలనీలో వాటర్ ట్యాంక్ సరిపోక నేలకు ఇబ్బంది పడుతున్నారు పేద ప్రజలకు మాజీ సర్పంచి ఆదిరెడ్డి కృష్ణారెడ్డి పంపిణీ చేసిన విల్లాపట్లాలు భూమి పేదలకు ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఇంద్రమ్మ ఇల్లు అధికార పార్టీ ఉన్న వారికే ఇస్తున్నారని గ్రామాలలో పూరి గుడిసెలు నివసిస్తున్న భూమిలేని నిరుపేదలకు ఇవ్వకుండా రాజకీయ నాయకులు ఇల్లు రాజకీయం చేస్తా ఉన్నారు ఇది సరైనది కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు లక్కపాక ముత్తయ్య, గ్రామ శాఖ కార్యదర్శి ఎప్పటి లక్ష్మయ్య, గ్రామ శాఖ సభ్యులు లక్క పాక నాగయ్య, ఆడెపు నాగయ్య గాలి శ్రీదేవి లక్కపాక ప్రమీల తొండు వెంకన్న లక్కపాక వెంకటమ్మ వేణు వెంపటి పర్మి వెల్ వెంకన్న వెల్ నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

### తిరుమలగిరిలో

# అయ్యప్ప దేవాలయం నిర్మాణ సంకల్ప పూజ



తిరుమలగిరి, మేజర్‌న్యూస్ ః తిరుమలగిరి మండల కేంద్రంలో అయ్యప్ప దేవాలయం నిర్మాణం కొరకు శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు సంకల్ప పూజలు శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక పూజారి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ ఎల్సోజు నరేష్ మాట్లాడుతూ అయ్యప్ప దేవాలయం నిర్మాణం కోసం భూదాతలుగా కీ.శే.వీరవల్లి వీరసోమయ్య కుమారులు రంగయ్య భద్రయ్యలు ముందుకొచ్చి వారు 13.50 గజాల భూమిని శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారని దీనికి అన్ని విధాలుగా మణికంఠ సహకరించారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గుడి నిర్మాణానికి దాతలు సహకరించాలని అదేవిధంగా అందరి సహాయ సహకారాలతో ముందుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ గురుస్వామి కృపాకర్, ఏబివిపి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ముత్యంరాజు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకేపల్లి కొండల్‌రెడ్డి, మండల నాయకులు రవిందర్‌రెడ్డి, బిజెపి అధికార ప్రతినిధి వై.దీనదయాల్, కిరాణం అసోషియేషన్ అధ్యక్షులు గుండా భాస్కర్, రాజు, శ్రీ ధర్మశాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చల్ల యాకుబ్‌రెడ్డి, కోశాధికారి సురుగురు శ్రీనివాస్, సభ్యులు కట్కూరి ఉపేందర్, శ్రీరామ రవి, శ్యామ్‌శెట్టి శ్యామ్‌కుమార్, వీరవెల్లి మణికంఠ, గురుస్వాములు కంచర్ల శేఖర్, బేతోజు భాస్కర్, కడెం ఉపేందర్, అయ్యప్ప భక్తులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపు నిర్ణయం హర్షనీయం

### మల్లెపాక సాయిబాబా



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ ః ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్నటువంటి జిఎస్టీ తగ్గింపు నిర్ణయంతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని నిత్యావసర వస్తువుల ధరలు పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయని ఇది పేదలకు ఎంతో మేలు చేస్తుందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. జీఎస్టీ గురించి తప్పుడు ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తగ్గింపుతో రాష్ట్రాల ఆదాయం కోల్పోతుందని విమర్శిస్తున్నారు కానీ పేదవారికి ధరలు అందుబాటులో ఉంటాయని ఆలోచించలేకపోతున్నారన్నారు. జిఎస్టీ తగ్గింపు ద్వారా మోడీ ప్రజలకు దసరా దీపావళి కానుక అందించారన్నారు.

# వేలం పాటలో గణపయ్య లడ్డూను దక్కించుకున్న జనిగల ముత్యాలు దంపతులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని చొల్లేడు గ్రామం ఒకటో వార్డులో నెలకొల్పిన వినాయకుని మండపం వద్ద శుక్రవారం గణేష్ నిమజ్జన శోభాయాత్రలో లడ్డూను వేలం వేయగా గ్రామానికి చెందిన జనిగల ముత్యాలు రేణుక దంపతులు వెలంలో రూ.27,116/- రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు మాట్లాడుతూ సిద్ధి వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలు చల్లగా ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గాధగోని ప్రసాద్, మాదాసు సతీష్,కదిరి అశోక్ ,అనిల్, బొడ్డు మహేష్, బైరవండ సతీష్,నరేష్, కొంపల్లి శ్రీశైలం, వాలే హరీష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సు్రశుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్న కిష్టయ్య ఉపాధ్యాయురాలు బిజీ మోల్ ను సన్మానించారు .ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడు పెండెం రవి, జర్నలిస్టు తునికి శ్రీనివాస్ పాల్గొన్నారు.

***మిర్యాలగూడ టౌన్ :*** సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం వున్నదని సామాజిక



వేత్త డాక్టర్ రాజు, బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ దశరథ్ నాయక్‌లు అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ భవన్ ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘాల ఆధ్వర్యంలో రిటైర్డు అధ్యాప కులు, ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సన్మాన గ్రహీతలు కేవలం విద్యార్ధులను తీర్చిదిద్దడమే కాకుండా సామాజిక చైతన్యానికి ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు.రానున్న రోజుల్లో మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేయాలని కోరారు. అనంతరం మాజీ డైట్ అధ్యాపకులు సైదులు, ఉపాద్యాయులు చంద్రయ్య, చందు, అంజయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కోకన్వీనర్లు దాసరాజు జయరాజు,చేగొండి మురళి యాదవ్,గోపి నాయక్, సిరసాల శ్రీనివాస్, రాష్ట నాయకులు కొలా సైదులు,బాసని గిరి, నాగభూషణం, దుర్గయ్య, సుధాకర్,మహేష్ గౌడ్, ఎల్లయ్య, ఎర్రయ్య, మధుసూదన్, నాగరాజు, యాదగిరి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయురాలు అరుణ, మంగమ్మలను కూడా సన్మానించారు.

## చిలుకూరు భద్రమ్మ మృతికి నివాళులర్పించిన చెరుపల్లి

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణానికి చెందిన ప్రముఖ ఔషధ వ్యాపారి చిలుకూరి ప్రసాద్ సతీమణి భద్రమ్మ అనారోగ్యం కారణంగా (70)మృతి చెంద డంపట్ల సిపిఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. చిట్యాలలో శుక్రవారం నాడు ఆయన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలతో కలిసి భద్రమ్మ మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆమె భర్త ప్రసాద్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపి, ఓదార్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రసాద్ ఔషధ వ్యాపారి కాగా, భార్య భద్రమ్మ చిట్యాల చేనేత సహకార సంఘంలో ఐదు సంవత్సరాల పాటు డైరెక్టర్‌గా పని చేశారని గుర్తు చేశారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నా రని తెలిపారు. వీరితో పాటు ఆమె అంత్యక్రియల్లో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, శీలా రాజయ్య, చెరుపల్లి రామచంద్రం, గుడిసె లక్ష్మి నారా యణ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కుకుడాల గోవర్ధన్, గంజి వెంకటేశం, గుండెబోయిన సైదులు, జంపాల వెంకన్న, చెరుపల్లి శ్రీను పాల్గొన్నారు.



## లడ్డూ వేలం పాటలో దక్కించుకున్న పలువురు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని చింతపల్లి భాజపా మండల అధ్యక్షుడు, ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు సముద్రాల నగేష్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని వర్తక సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద లడ్డు వేలం పాటలో 2,22,222 రూపాయల కు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వర్తక సంఘం సభ్యులు నగేష్‌ని శాల్వ కప్పి ఘనంగా సన్మానించారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు. చిన్న లడ్డును మం చన సాయికిరణ్ 1,27,000 దక్కించుకున్నారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా గణపతి నవరాత్రుల సందర్భంగా చివరి రోజు ఆయా గ్రామాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. లడ్డూ వేలం పాటలో పలువురు ఉత్సాహంగా పాల్గొన్నారు. మాల్ వెంకటేశ్వర్ నగర్. ఊరే.యాదయ్య గార్డెన్ గల్లీలో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి వద్ద లడ్డువేలం పాటలో పలువురు పాల్గొన్నారు. కురుమేడు గ్రామంలో గణపయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పూజా అనంతరం అన్నదానం ఏర్పాటుచేసి లడ్డువేలం పాట పాడారు.

***గుర్రంపోడ్ :*** గుర్రంపోడ్ మండల కేంద్రంలోని పాతూరు కాలనీలో శ్రీరామ్ సేన



యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాయకుడి నిమజ్జనం సందర్భంగా శుక్రవారం నిర్వహించిన లడ్డు వేలం పాటలో గుర్రంపోడు మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న- అనిత దంపతులు వారి కుమారులు రవి చంద్, దయానంద్ 24,000 రూపాయలకు వినాయకుడి లడ్డూను దక్కించుకున్నారు. వినాయకుడి లడ్డు గ్రహీత మేడి వెంకన్న- అనిత దంపతులను శ్రీరామ్ సేన యూత్ సభ్యులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా మేడి వెంకన్న- అనిత దంపతులు మాట్లాడుతూ వేలం పాటలో వినాయకుడి లడ్డూను దక్కించుకోవడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు కూనూరు సైదిరెడ్డి, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన పనుల పరిశీలన

మోత్కూర్, మేజర్ న్యూస్: మోత్కూర్ పట్టణ కేంద్రంలో మినీ ట్యాంకు బండు వద్ద వినాయక నిమజ్జనం పనులను శుక్రవారం కమిషనర్,కె సతీష్ కుమార్ పర్యవేక్షించారు. ఆయన వెంట సీఐ వెంకటేశ్వర్లు,రెవెన్యూ,ఫైర్, విద్యుత్, ఆశా వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



## వినాయక నవరాత్రులు సామాజిక సమైక్యతకు ప్రతీక

### - కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : వినాయక నవరాత్రులు సామాజిక సమైక్యతకు ప్రతీక అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వట్టికోటి శేఖర్ అన్నారు.శుక్రవారం మండలంలోని కొంపల్లి గ్రామంలో ఎల్లమ్మ గుడి దగ్గర ఉన్నటువంటి ఆదర్శ యూత్ వినాయక నిమజ్జన శోభయాత్రలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో, సంగీత బృందాల నడుమ సాగిన ఈ శోభాయాత్ర అద్భుతంగా ఆకట్టుకుందన్నారు.భక్తి భావంతో నిర్వహించే ఈ శోభాయాత్రలో అందరూ కలసికట్టుగా పాల్గొనడం హర్షణీయమన్నారు.అనంతరం ముఖ్య అతిథిగా హాజరైన ఆయనను కమిటీ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు బోయపర్తి సంజీవ, బోయపర్తి మాజీ సర్పంచ్ లింగయ్య, బోయపర్తి యాదయ్య, బోయపర్తి మహేందర్, డాక్టర్ గణేష్, బోయపర్తి సాయికుమార్, జీడిమెట్ల వెంకటేష్, సురేష్, మహేష్, సుమన్, గిరి, శ్రీకాంత్, సైదులు, ఒగ్గు లింగస్వామి, నాగరాజు, లింగస్వామి, నరసింహ, రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా పలు చోట్ల వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొన్న శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి స్వామివారిని పూజించుకొని భక్తులకు అన్నప్రాసధ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణం ప్రకాష్‌నగర్ విగ్నేశ్వర యూత్, మరియు శ్రీ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి కమిటీ ఆహ్వానం మేరకు టూ టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ సోమ నరసయ్య, రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పిఎన్‌డి ప్రసాద్, టూ టౌన్ ఎస్ఐ రాంబాబు విచ్చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ బావడ్ల పాండు, రామావత్ భీమ్లా నాయక్, ఐలా వెంకన్న 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆంగోతు చక్రీ నాయక్, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అవుట శ్రీనివాస్ జనగర్ల రవి, మోర బోయిన సుధాకర్, సంపత్, పదిశల శ్రీను, నర్వ నాగరాజు కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.





సూర్య



# ఘనంగా గురుపూజ మహోత్సవం




చిలుకూరు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని పాత చిలుకూరులో గ్రామ పంచాయతీ వద్ద విశ్రాంత ఉపాధ్యాయుడు హుస్సేన్ దంపతులకు గురుపూజోత్సవ సందర్భంగా శుక్రవారం ఘనంగా దంపతులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమాన్ని ఈగ శ్రీనివాస్ ప్రశాంతి దంపతులు నేరణకంటి నర్మదా తిరుమల్ రావు చిలువేరు ఆంజనేయులు ముక్క రాములు కొండ కోటయ్య కొట్టే తిరపయ్య చిలువేరు లక్ష్మయ్య దొడ్డ శీను కాసాని అంజయ్య అనురాధ దంపతులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ కుమారుడు



హాలియా, మేజర్‌న్యూస్ : రాష్ట్ర మాజీ ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ కుమారు ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో గాయపడడం వలన,హాలియా పట్టణంలోని ఆదిత్య కేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని తక్షణమే అక్కడికి వెళ్లి పరిస్థితిని అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరిన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జాటావత్ రవి నాయక్, పట్టణ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కేతావత్ బిక్ష నాయక్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సురభి రాంబాబు, రామావత్ రాజేష్ నాయక్, బొమ్మి మిశెట్టి ఆంజనేయులు, పగడోజు సైదాచారి, మారుపాక మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న విగ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలను అశేష భక్తుల నడు మ యూత్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామివారి శోభయాత్ర కార్యక్రమానికి ప్రత్యేక పూజ అనంతరం ఆలయ పూజారి ఎల్వి శర్మ ఆధ్వర్యంలో లడ్డు ,కలిశం వేలంపాటను నిర్వహించారు. తీవ్ర ఉత్కంఠ రేపిన అనంతరం లడ్డు వేలం పాటలో కుందారపు గిరి యాదవ్, వెంకట్ యాదవ్ సోదరులు 30500 రూపాయలతో స్వామివారి లడ్డును కైవాసం చేసుకున్నారు. గణనాథుడి శోభయాత్ర ఆటపాటలతో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించి నిమజ్జనం చేశారు.

# వీడలేని అనుబంధానికి ఆత్మీయ వీడుకోలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి బదిలీపై ఇబ్రహీంపట్నం మండలం శేరిగూడ పాఠశాలకు వెళ్లిన కళా శ్రీనివాస్‌నీ మర్రిగూడ ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాతో ఘనంగా సన్మానించారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువు వెళ్ళిపోతుంటే విద్యార్థులు ఒకంత బాధకు లోనయ్యారు. తమకు పాఠాలు నేర్పడమే కాకుండా జీవితంలో ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించిన తమ మార్గదర్శకుడు వెళ్లిపోతుంటే విద్యార్థులు తమ మాస్టారుని హత్తుకున్నారు. ఎంతో సహనంతో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అధిక సంఖ్య విద్యార్థులు చేర్పించడంలో కళా శ్రీనివాస్ ది కీలక పాత్ర. ఒక మాస్టారుకు విద్యార్థులకు వీడలేని అనుబంధం ఏర్పడుతుంది. పుస్తకాలలోని విషయాలను నేర్పించడమే కాదు నిజ జీవితంలో మనుషుల మోల్డ్ ను కూడా నేర్పించేవారని పలువురు విద్యార్థులు తెలిపారు. అనంతరం తోటి ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయుడు కళా శ్రీనివాస్ నీ ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నూతన ప్రధానోపాధ్యాయునికి ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు స్వాగతం పలికారు.

# నిరుపేద కుటుంబాలు అభివృద్ధి చెందాలంటే బిజెపికే సాధ్యం

## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : ప్రతి నిరుపేద కుటుంబాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో భారతీయ జనతా పార్టీ పాలన ఉండవలసిందేనని,బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేకల శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం మండల పార్టీ ఆధ్వర్యంలో దేశంలో జిఎస్టి స్లాబ్ లు తగ్గించి నిత్యవసర సరుకులు తగ్గించినందుకు గాను కృతజ్ఞతతో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,... దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని,ప్రతి భారతీయుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే దేశంలో బిజెపి పార్టీ నిరుపేదల పక్షాన పనిచేస్తుందని, ప్రతి పేద వాడి కుటుంబం అభివృద్ధి చెందడానికి కేంద్రంలో ఉంటేనే సరైన పాలన జరిగి,కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అసలైన లబ్ధిదారులు న్యాయం జరుగుతుందని అన్నారు. నిరుపేద ప్రజలకు భారం మోపకుండా శాశ్వత పరిష్కారం చేసేందుకు జీఎస్టీ భారన్ని పూర్తిగా తగ్గింది అని అన్నారు.జిఎస్టి తగ్గించడం ద్వారా ఎలక్ట్రానిక్ రంగంలో వినియోగదారులకు, పారిశ్రామిక రంగంలో,వ్యవసాయ రంగ వినియోగదారులు, చుముర్రు, ముడి సరుకుల తో పాటు అన్ని రంగాల్లో వినియోగదారులకు ఉపశమనం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆకుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చాంద్ పాషా, జిల్లా గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి మాలోతు రమేష్, జిల్లా గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు బానోతు శంకర్, యువ మోర్చా జిల్లా కార్యదర్శి మేకల పాండు మండల సీనియర్ నాయకులు కందుకూరి చలమయ్య, డొంకని రాజు గౌడ్, పెండెం నరసింహులు, గోనె కృష్ణ ,కందుకూరి వేణు, గుండెబోయిన మల్లేశం,శ్రీకాంత్ నాయక్, మోహన్ నాయక్ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుని వద్ద పూజ, అన్నదానంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి గాలి రవికుమార్



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం పిట్టల గూడెం గ్రామంలో సీతారామ చంద్రస్వామి ఆలయంలో గణేష్ ప్రతిష్ఠపించారు. పిట్టలగూడెం శ్రీరామ్ యూత్ పిలుపుమేరకు మాజీ జెడ్పిటిసి రవికు మార్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలో పాల్గొని విఘ్నేశ్వరునికి తీర్థ నైవేద్య ప్రసాదాలు సమర్పించారు. అనంతరం గాలి రవి కుమార్‌ని బూసిపాక శ్రీను, పాల డుగు శశిధర్, ఈటీవీ యాదయ్య, పాస్ వాసుదేవ్, పగడాల గిరి, సింగం వాసు, శాలువతో సన్మానించారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఫోటో గ్రాఫర్‌కు ఘన నివాళులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదంలో మరణించిన రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఫోటో గ్రాఫర్ నకిరేకంటి మహేష్ ఆత్మ శాంతించాలని కోరుతూ శుక్రవారం మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చీమల వీరస్వామి, మాజీ అధ్యక్షుడు గుండు శ్రీను, జిల్లా సహాయ కార్యదర్శులు పెండం మహేష్,పులకరం వేణు, సీనియర్ ఫోటో గ్రాఫర్ చేపూరి అనిల్, గొడిశాల రమేష్, జిక్కి,సాయిని వెంకన్న,బుర్ర అరవింద్,బూడిద మహేష్, పందుల ప్రవీణ్,ఉప్పల రాజశేఖర్, మత్స్యగిరి,పాలోజు శేఖర చారి, పాలోజు శేఖరా చారి, భాస్కర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్బంగా భువనగిరి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాద్యాయ దినోత్సవంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రంపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమంలో నృత్యం చేసిన చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు.

